


రైల్వే కోసం భూసేకరణ


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 11 జూన్, 2024 | పేజీలు : 05


# రాష్ట్రంలో పెట్టుబడులకు విదేశీ సంస్థలు సుముఖత

### విదేశీ పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు మార్కు

### అమెరికాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** తెలంగాణ రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తనదైన మార్క్ ప్రదర్శిస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటి,పరిశ్రమల శాఖను చేపట్టిన కొద్ది రోజుల్లోనే మంత్రి శ్రీధర్ బాబు ఐటి మరియ పరిశ్రమ తదితర రంగాల్లో రాష్ట్రంలో విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ పర్యటనలు కొనసాగిస్తున్నారు. తెలంగాణలో విదేశీ కంపెనీలకు అనువైన మౌళిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు విదేశీ సంస్థల ప్రతినిధుల భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. విదేశీ పర్యటనలో భాగంగా దావోస్ నుండి అట్లాంటా వరకు వివిధ సెమినార్లలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు తన మార్క్ ప్రదర్శించి ముందుకు సాగుతున్నారు.గత జనవరిలో దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సమావేశాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు సుమారు 40 వేల కోట్ల విదేశీ పెట్టుబడులపై ఆయా విదేశీ సంస్థల ప్రతినిధులతో ఒప్పందాలు కుదుర్చుకోగా తాజాగా అమెరికాలో రాష్ట్ర ఐటి, రిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా అట్లాంటాలో జరిగిన అమెరికా తెలుగు అసోసియేషన్ బిజినెస్ సెమినార్ లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్రంలో విదేశీ సంస్థలు పెట్టుబడులను ఆహ్వానిస్తూ సుదీర్ఘ ప్రసంగం చేశారు.ఆయా రంగాల విదేశీ సంస్థల ప్రతినిధులతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వరస భేటీలు నిర్వహించడంతో ఆయా రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ సంస్థలు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే కోకో కోలా సంస్థ రాష్ట్రంలో రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా, ఏవియేషన్ రంగంలో డెల్టా ఎయిర్ లైన్స్ పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.

# ఎఐటియుసి పోరాటఫలితమే వయోపరిమితి పెంపు



### సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

### ఎఐటియుసి అధ్యక్ష,కార్యదర్శిలు సీతారామయ్య, రాజ్ కుమార్

**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గత కొంతకాలం సింగరేణిలో ఉద్యోగుల పిల్లలకు వయోపరిమితి 35 నుండి 40 పెంచటం ఏఐటియుసి పోరాట ఫలితమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ప్రధానకార్యదర్శి లు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు అన్నారు. సోమవారం సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల పిల్లల వయోపరిమితి 35 నుండి 40 సంవత్సరాలకు పెంచినట్లు సింగరేణి సంస్థ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య మంత్రితో మాట్లాడి ఈ విషయంపై పార్టీతో పాటు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి,పోరాట ఫలితంగా ఇది సాధ్యమైంద న్నారు. సింగరేణిలో అన్‌ఫిట్ ద్వారా డిపెండెంట్ ఉద్యాగాల వయస్సు విషయంలో అనేక సార్లు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెల్లడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో 35 సంవత్సరాలు దాటిన కార్మికుల పిల్లలకు అనేక సార్లు ఉద్యోగాలు నిరాకరించారని తెలిపారు.ఈ తీవ్రతను గమనించి న ఏఐటియుసి సింగరేణికాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు,సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కృషి వల్ల నే సాధ్యమైందని కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిర్లక్ష్యం వహించిన వైద్యులపై ఎమ్మెల్యే ఆగ్రహం




**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, పీహెచ్‌సీ ఆసుపత్రిని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మెల్యే తనిఖీ చేసిన సమయంలో ఆసుపత్రిలో 8 మంది వైద్యులకు 5గురు వైద్యులు విధులలో లేకపోవడంతో వెంటనే డ్యూటీ రిజిస్టర్ పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లీవ్ పెట్టకుండా ఎందుకు విధులకు హాజరు కాలేదని వైద్యులను ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్‌కి ఫోన్ చేసి విధులకు హాజరుకాని వైద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. స్టేషన్‌ఘనపూర్ ఆసుపత్రిలో ఇప్పటికే డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని తెలిపారు. అలాగే ప్రసూతి మహిళకు ప్రత్యేక వార్డు ఏర్పాటుచేయాల్సి ఉందని, 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వారం రోజుల్లో ఐడిఓసి కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత కలెక్టరేట్ గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు మిని కాన్ఫరెన్సు హాలులో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, బయోమెట్రిక్ హాజరు, సిసి కెమేరాలు పనినీరు, ఐడిఓసి కార్యాలయ గార్డెన్ నిర్వహణ, ఉద్యోగుల సంక్షేమం, వాహన పార్కింగ్ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు, విద్యుత్ ఆదా చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. నీళ్లబాటిళ్లు, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగించొద్దని ఆయన సూచించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మార్పు మన కలెక్టరేట్ నుండి ప్రారంభం కావాలని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లుత్రాగడం వల్ల క్యాన్సర్ కారకాలు మన శరీరంలోకి చేరుతున్నాయని, దాని వల్ల ప్రాణాంతక కాన్సర్ వ్యాధి సోకుతుందని, తగ్గించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు, కుటుంబ సభ్యులు సైతం స్టీల్, సీసాబాటిళ్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యాలయంలో ఎక్కడా ప్లాస్టిక్ కనిపించొద్దని, తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ప్లాస్టిక్ కనిపిస్తే ఫైన్ వేస్తానని తెలిపారు. ప్లాస్టిక్ మట్టిలో కలవకపోవడం వల్ల భూమి సారాన్ని కోల్పోతు పంటలు సైతం కలుషితమవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ తిని పశువులు మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎంసిపిఐయూ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి నర్స ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఎంసిపిఐయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖిలా వరంగల్ తహసీల్దారు కార్యాలయం ముందు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంసిపిఐయూ నగర కార్యదర్శి కామ్రేడ్ సుంచు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి నర్ర ప్రతాప్‌లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌళిక సమస్యలు పౌష్టికాహారం నిత్యావసర వస్తువులు విద్యా, వైద్య, నిరుద్యోగం ప్రజా సమస్యలను పూర్తి విస్మరించిందని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన అనేక వాగ్ధానాలు అమలు చేయా




లని ఇప్పుడున్న పరిస్థితులలో చాలా అవసరమని ఎన్‌సిపిఐయూ భావిస్తుంది. వృద్దులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేల పెన్షన్, ప్రతి మహిళకు రూ.2500, ప్రతి గ్యాస్ సిలిండర్‌కు రూ.500 నేరుగా 500లకే లబ్దిదారునికే అందించాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ మాఫీ చేయాలని కౌలు రైతులకు రైతుబంధు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలు, కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకు రావాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ గృహాలు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి వెంటనే మంజూరు చేయాలన్నారు. కల్పన కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ క్యాలెండర్‌ను తక్షణమే ప్రకటించాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలని ఉద్యోగ, ఉపాధి కల్పనకు చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర కార్యదర్శి కామ్రేడ్ సుంచే జగదీశ్వర్, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నరప్రతాప్, రాయినేని ఐలయ్య, నల్గొండ రవి, ప్రభాకర్, నరసయ్య, జటాపైన నరసయ్య, సిహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి



**ప్రజాపక్షం, కమలాపూర్ :** సిఎం రేవంత్ రెడ్డి ఎస్‌జిటి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు అవకాశం కల్పించాలని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యాయురాలు అనురాధ విజ్ఞప్తి చేశారు. మండలంలోని అంబాల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా ఎస్‌జిటి ఉపాధ్యాయులగా పనిచేస్తున్న రాష్ట్రంలోని అనేక మంది ఉపాధ్యాయులతో పాటు గత కొద్ది సంవత్సరాల నుంచి ఎస్‌జిటిలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సమానంగా చూస్తున్న ప్రభుత్వం సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలలో ఇలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబాల ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు రాష్ట్రప్రభుత్వ చిహ్నంలో ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నూతనంగా అధికారంలోకి వచ్చినంక తెలంగాణ రాష్ట్రప్రభుత్వ చిహ్నాన్ని మార్చి నూతన చిహ్నాన్ని ఏరాటు చేయాలని ప్రకటించడాన్ని గమనించి దీనిని ధర్మసమాజ్ పార్టీ ద్వార స్వాగతిస్తున్నామని ధర్మసమాజ్ పార్టీ మండలఅధ్యక్షుడు ఎర్ర ప్రసాద్ అన్నారు. సోమవారం వేలేరు మండలతహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హెచ్ కోమికి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు వివిధ పార్టీల నుండి,సంస్థలనుండి కూడా ప్రతిపాదనలు తెలిపే క్రమంలో బాగంగా ధర్మసమాజ్ పార్టీ నుండి ప్రతిపాదనలు చేస్తోందని మాపార్టీవిన్నపం ఏమిటంటే డా,బిఆర్అంబేద్కర్‌ను కూడా ఈచిహ్నంలో ఉంచడమేకాకుండా అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గంపై అణగారిన వర్గాల రాజ్యం కోసం,హక్కుల కోసం యుద్ధం సాగించిన పండగ సాయన్న,సర్దార్ సర్వాయి పాపన్న,సమ్మక్క,సారక్కల చిత్రాలను కూడా తెలంగాణ ప్రభుత్వ ప్రాతిపాధిత చిహ్నంలో ఉంచాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు కార్యక్రమంలో ఎర్ర ప్రసాద్,కోడూరి శ్రీకర్,గెర్రె రఘు,కొయ్యడ గణేష్,పెండ్యాల భాస్కర్,తాటికాయల అఖిల్ పాల్గొన్నారు.

## పొన్నం ఆదేశాల మేరకు ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణానికి పరిశీలన

**ప్రజాపక్షం / కమలాపూర్ :** కమలాపూర్ శ్రీ సమ్మక్క సారలమ్మ గుట్ట వద్ద విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ కొత్తగా ఏర్పాటు చేయుటకు ఎస్టిమేట్ చేయడానికి అసిస్టెంట్ ఇంజనీర్ సంపత్ రావు సందర్శించి పరిశీలించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్ళగా రాబోవు జాతరకు విద్యుత్ సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో ప్రణవ్ రాష్ట్రమంత్రి పొన్నం



ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్ళగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలోనే పూర్తి చేసేందుకు విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటి చైర్మన్ ఆన్‌కార్ అశోక్, డైరెక్టర్లు చంద్రశేఖర్, వైనాల సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబిసి సాంబయ్య తవుటం రవీందర్, కంభంపాటి ప్రసాద్, బాలాజీ, మాట్ల మనోజ్, సునీల్, వెంకటేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొండ్వానా సంక్షేమపరిషత్ రిలే నిరాహార దీక్షలు

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** వెంకటాపురం మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. బెస్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొమరం భీం కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి వాడగూడెం సర్వే నెంబర్ 27లో కొంత భూమిని ఆదివాసులు సాగు చేసుకుంటుంటే గిరిజనేతరులు అడ్డుకుంటు సాగు చేయకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు అండగా ఉండాల్సిన అధికారులు కూడా గిరిజనేతరులకు కొమ్ము కాస్తూ అడుగడుగున ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అదే భూమి వివాదంలో గిరిజనేతరులతో ఘర్షణ వాతావరణం నెలకొందని అందులో ఒక ఆదివాసీ మహిళ తల పగులగొట్టి దాడికి పాల్పడ్డారని వారిపై కేసులు నమోదైన విషయం మరోసారి గుర్తు చేశారు. ఆ భూమి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్దమవుతామని ఆదివాసీ పట్ల నిరంకుశ పాలన విడనాడాలని, ఆదివాసులు సాగు చేసే భూమిపై హక్కులు కల్పించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని సుమోటోగా అధికారుల పర్యవేక్షణలో ఈ సమస్య పరిష్కరించాలని అన్నారు. అలాగే వెంకటాపురం మండల కేంద్రంలో అడుగడుగున రోజుకు గిరిజనేతరులు, ప్రభుత్వ భూములు క్రయ విక్రయాలకు పాల్పడుతున్నారని



ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి హక్కులు లేనప్పటికి ప్రభుత్వ భూములు క్రయ విక్రయాలు చేస్తూ 1/70 చట్టాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాగే ఆంధ్ర నుండి వలసలుగా వెంకటాపురం మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు చేస్తూ ఫిర్యాదులు కూడా పెట్టుకుంటున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వెంకటాపురం మండలంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికి ఎస్‌టి బోగస్ సర్టిఫికేట్లపై దృష్టి సాధించనట్లేదని అన్నారు. ఎస్‌టి బోగస్ సర్టిఫికేట్లను సంపాదిస్తూ గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతంలో రిజర్వేషన్లు పొందుతూ ఆదివాసీ సమాజానికి అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమస్యలు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని లేని పక్షాన గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలకు పురుడు పోసుకుంటుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రతాప్, చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వర ప్రసాద్, కొమరం భీం కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వింత సంఘటన.. అవాక్కయిన జనం

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ పరిధి 2వ డివిజన్‌లోని రెడ్డిపురంలో వింత ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 2వ డివిజన్ రెడ్డిపురం కోవెలకుంటలో ఓ వ్యక్తి సోమవారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు నీటిలోనే ఉండగా అది గమనించిన స్థానికులు కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పోలీసులు స్థానికుల సాయంతో ఆ వ్యక్తి మృతిచెంది ఉన్నాడనే కోణంతో ఒకరి చేతి మరొకరు పట్టుకొని బయటకు తీసే క్రమంలో అతను బతికి ఉండటం గమనార్హం. కాగా నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఓ వ్యక్తి చెరువులోకి దిగి పడుకోవడంతో చనిపోయాడని బయటికి తీస్తున్న క్రమంలో లేవడంతో పోలీసులు అవాక్కయ్యారు. పోలీసుల సమయం 108 స్బిబంది స్థానికుల సమయం వృథా చేయడంతో కేయూ పోలీసులు ఆ వ్యక్తిని అక్కడ నుంచి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.



## పొదుపులతో గౌడ్ల పురోగతి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నెలనెల పొదుపులతో గౌడ కుల కుటుంబాల పురోగతి సాధ్యమవుతుందని గౌడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గండి లింగయ్య అన్నారు. నర్సంపేట డివిజన్ గౌడ సంక్షేమ సహకార పరిమితి సంఘం ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నర్సంపేట పట్టణంలోని పద్మశాలీ గార్డెన్స్‌లో నిర్వహించారు. అనంతరం వార్షిక నివేదిక చదివి వినిపించారు. సంఘంలో నిధులు రూ. 1,13,61,433 మొత్తం కాగా ప్రతి సభ్యుని వాట రూ. 29080లు ఉందన్నారు. మొత్తం ఖర్చులు రూ. 1,65,410లు అయినట్లు సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటిలో ఆల్‌ఇండియా ర్యాంక్ సాధించిన సాయివెంకటకృష్ణ

**ప్రజాపక్షం/వాజేడు :** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన పాయం సాయి వెంకటకృష్ణ ఐఐటిలో ఆల్ ఇండియా ఎస్‌టి కోటాలో 368 ర్యాంకు సాధించారు. సాయి వెంకటకృష్ణ తండ్రి పాయం ప్రసాద్ కరోనా సమయంలో మరణించారు. తల్లి పోస్టు ఆఫీస్‌లో బిపిఎంగా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుండి కష్టాలను చవి చూసిన సాయి వెంకటకృష్ణ ఐఐటిలో మంచి ర్యాంకు సాధించడంతో పలువులు ఆయనను అభినందించారు.



## అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండల కేంద్రంలో సోమవారం అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడి ఒకరికి గాయాలయ్యాయి. ఎస్ఐ చల్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ వెంకటాపూర్ నుండి ములుగు వైపు ఇటుక వేసుకుపోతుండగా బిసి కాలనీ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఒకరికి గాయలయినట్లు, డ్రైవర్ క్షేమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## కండరక్షీణత వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ పరిధి 56వ డివిజన్‌లోని వడ్డెపల్లిలో గల విద్యా ఫౌండేషన్ కార్యాలయంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన నేరెల్లి రాముకు ఫౌండేషన్ సభ్యులు రూ. 30 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ.. గత పదేళ్ల క్రితం కండర క్షీణత వ్యాధికి బలైన రాము పూర్తిగా వీల్ ఛైర్‌కు పరిమితం కావడం వల్ల కుటుంబ భారం మోయలేకపోతున్నాడన్నారు. ఫౌండేషన్ ద్వారా సాయం అందించామన్నారు. ఈ వ్యాధిక ప్రపంచంలో ఎలాంటి చికిత్స లేదని కావున తప్పనిసరిగా ఇలాంటి వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం ఆదుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురజాల తిరుపతిరెడ్డి, సభ్యులు వెల్దండి లీల, గురిజాల శశికల, రాపాక సోమయ్య, మహేశ్వరపు నరేందర్‌రెడ్డి, ఉదయశ్రీ, ప్రభాకర్, చింతల కమల, కడుదుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడల్ట్ బిసి-జి వ్యాక్సిన్‌పై అవగాహన

**ప్రజాపక్షం/మహబూబాబాద్** : సోమవారం పట్టణం లోని పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్ లో జిల్లాలో ఉన్న వైద్యాధికారులకు, పల్లె దావకాన డాక్టర్లకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, సూపర్వైజర్ స్టాఫ్ కి, ఆశా నోడల్ పర్సన్ కి, వయోజన బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, జిల్లాలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి పేర్కొన్నారు. జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీసీజి, వ్యాక్సిన్ సార్వత్రిక వ్యాధికి నిరోధక టీకాగా చిన్న పిల్లలకి ఇచ్చేదని, పెద్ద వాళ్లకు అడల్ట్ డోస్ ఇస్తారని, ఎలాంటి అపోహలు పడవద్దని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ వాక్సినేషన్ కేంద్ర లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది సర్వే ఆధారంగా గుర్తించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎమ్‌హెచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంత్, డబ్ల్యూహెచ్ఓ కాన్సల్టెంట్, ఎన్‌టిఈపి కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జున రావు, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వడ్డే బోయిన శ్రీనివాస్, డిపిహెచ్‌ఎన్ఓ మంగమ్మ, డీడియం సామిత్, నీలిమ శ్వేత, అశోక్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి** : ద్విచక్రవాహనంపై నుండి పడి యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన మహమ్మద్ కైసర్ పాషా (35) డ్రైవర్ వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో రఘునాథపల్లిలోని తన బంధువుల ఇంట్లో సారీ ఫంక్షన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం జరిగింది. ఫంక్షన్‌లో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సంతోషంగా గడిపిన కైసర్ పాషా ఫంక్షన్ ముగించుకుని తిరిగి జనగామకు కుటుంబ సభ్యులు కారులో బయల్దేరగా, కైసర్ పాషా మాత్రం బైక్‌పై బయల్దేరి ముందుగా వెళ్తున్న క్రమంలో నిడిగొండ బ్రిడ్జి వద్దకు చేరుకునేసరికి బైక్ అదుపుతప్పి అతను కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అయితే వెనకాలే కారులో వస్తున్న కుటుంబ సభ్యులు అతన్ని గమనించి అదేకారులో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెంటనే ఆసుపత్రి వైద్యులు అతన్ని పరీక్షించి అప్పటికే అతను చనిపోయినట్లు చెప్పడం జరిగిందని పోలీసులు తెలిపారు. దీనిపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/మల్హర్** : తెలంగాణ ఉద్యమ కారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టో కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులు ఆ దిశగా తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జయశంకర్ జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడుచెర్లలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉద్యమ కారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగేలా 250 గజాల స్థలంతో పాటు, గుర్తింపు కార్డులు, పెన్షన్లు, హెల్త్, ఉచిత బస్ పాసులతో పాటు అమరవీరుల కుటుంబాలకు పెన్షన్లు, జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ భూపాపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మహిళా మండల అధ్యక్షురాలు బండారి యశోద, ఉద్యమకారులు దుబాసి పార్వతక్క, షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, మీనుగు నాగేష్, తోకల గట్టయ్య, కోట నవీన్, ఆకుల సదయ్య, ఆకుల రాజేశం, ఊట్నూరి రమేష్, గుంటుకు వసంత, అబ్బనవేని రాజయ్య, బండారి శంకరయ్య, కోట చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పదు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లో నాగపెల్లి నారాయణ స్వామి పోలీస్ శాఖలో కంపెనీ కమాండర్ గా సీసీ నెంబర్ 425 ఉద్యోగిగా గా పనిచేసి రిటైర్మెంట్ కాగా ఆయన కుటుంబ సభ్యులను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నారాయణ స్వామిని, వారి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణ పోలీసు శాఖలో 30 సంవత్సరాలుగా ఉద్యోగం చేశాడని, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదని, పదవి విరమణ అనంతరం జీవితంలో సెకండ్ ఇన్నింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. పోలీసు శాఖలో పనిచేసే పదవి విరమణ పొందిన నారాయణకు రావలసిన అన్ని బెనిఫిట్స్ అందజేసే విధంగా చూస్తానని అన్నారు. పదవి విరమణ అనంతరం పిల్ల పాపలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఆర్ ఐ నగేష్, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ యాదిరెడ్డి, జిల్లా హోంగార్డ్స్ గౌరవ అధ్యక్షులు ముత్యాల మొగిలి, జిల్లా అధ్యక్షుడు రావుల మొగిలి, హోంగార్డ్స్ మిత్రులు సీతారాం, రవీందర్, రామస్వామి, వినోద్, రమేష్, శంకర్, గంగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట** : పద్ధతులను పాటిస్తే రైతులు అధిక దిగుబడి సాధించే అవకాశముందని వ్యవసాయశాఖ విస్తరణాధికారిని హారిక అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ 20 రోజుల వరకు స్వల్పంగా నీరు నాట్లు పూర్తయిన తర్వాత పొలంలో 20రోజుల వరకు స్వల్పంగా అంటే 5 సెంటీ మీటర్ల దాకా నీరు ఉండాలని, సక్రమ నీరు ఉండేలా పాటిస్తే సకాలంలో పిలకలు వచ్చి దిగుబడి బాగుంటుందన్నారు. సాగు నీరు స్వల్పంగా ఉంటే సుడి దోమ, లద్దె పురుగు తాకిడి ఎక్కువగా ఉండదన్నారు. నాట్లు వేసిన పొలంలో ఎప్పుడు నీరు ఉండేలా చూసుకోవాలన్నారు. తడి ఆరిపోతే కలుపు మొక్కలు ఎక్కువగా వస్తాయని, రసాయన ఎరువులు వేసేటపుడు పొలంలో నీరు స్వల్పంగా ఉండేలా చూసుకోవాలన్నారు. నాటిన వారం, పది రోజులకు పిలకలు పెరగడం ప్రారంభమై నాటిన 50 నుంచి 60 రోజులకు వరి గరిష్ట పిలకల స్థాయికి చేరుకుంటుందన్నారు. ఈ పద్ధతులను పాటిస్తే రైతులు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందని తెలిపారు.

## మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం** : మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వే విజయవంతం చేయాలని మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశం అన్నారు. సోమవారం ఏటూరు నాగారం లోని గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం, కన్నాయి గూడెం , మంగపేట , వెంకటాపురం, వాజేడు మండలాల మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్లకు ఈ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మల్లేశం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదు మండలాల సర్వేలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన గ్రామంలో క్షుణ్ణంగా మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే పూర్తి చేసి విజయవంతం చేయాలని, గ్రామాలలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుంది , నల్లా కనెక్షన్లు ఎన్ని గృహాలుకు అందించడం జరిగింది, నల్లాల నిర్వహణ సరిగా లేకపోయినా తదితర వివరాలు మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ లో నిష్పక్షపాతంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఈ వెంకట సతీష్, ఐఈసి షర్పున్నిష, డిపిఎం కిరణ్, ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, ఎఫ్ ఏలు పాల్గొన్నారు.

## సిఎన్‌జి గ్యాస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/గణపురం** : సిఎన్జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం గణపురం మండలంలో ని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో వాహనాల గ్యాస్ సేవలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మచ్చ సాంబమూర్తి మాట్లాడుతూ సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్ జి గ్యాస్ సేవలు ప్రారంభమయ్యాయని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి వచ్చాయని గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా హరీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** : భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గా సోమవారం గండ్ర హరీష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కాలంలో గత మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న కొత్త హరిబాబు తన పదవికి రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్ పదవి ఖాళీ అయింది. ఆ తర్వాత జరిగిన అవిశ్వాస తీర్మానంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్ గా ఉన్న గండ్ర హరీష్ రెడ్డి ఎన్నికయ్యారు. తను ఎన్నికయినాక ఎన్నికల కోడ్ ఉండడంతో కోడు ముగియడంతో వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన గండ్ర హరీష్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకట రాణి సిద్ధు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్, మున్సిపల్ కౌన్సిలర్స్,భూపాలపల్లి పట్టణ మరియు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల బిల్లులు పంపిణీ చేయాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట** : మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మరుగుదొడ్ల బిల్లులు పంపిణి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్‌ను నరేష్ మరుగుదొడ్ల నిర్మాణం చేసుకున్న వారికి డబ్బులు పంపిణి చేయాలని కోరడం జరిగింది. గతంతో రికవరీ చేసిన సుమారు రూ. 5లక్షలు ఎస్బీమ్ అకౌంట్‌లో జమ అయ్యాయని వాటిని లబ్దిదారులకు వెంటనే పంపిణి చేయాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారన్నారు.

# మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అవినీతిపై మండిపడ్డ కౌన్సిలర్లు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో విచ్చలవిడిగా అవినీతి పెరిగిందని..అవినీతికి పాల్పడిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం. నాయకం లక్ష్మణ్, గ్యాదరి రవీందర్, వినోద్ గౌడ్లు డిమాండ్ చేశారు. టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న అవినీతిపై పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి చైర్మన్ మంజుల రాజనర్సు అధ్యక్షత వహించారు. టౌన్ ప్లానింగ్ అధికారి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పుడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెల్లార్ల పేరిట అనుమతులు తీసుకొని వ్యాపారా సముదాయాలు నిర్మించిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఎల్ఆర్ఎస్ కింద డబ్బులు చెల్లించిన వారికి అనుమతులు ఇవ్వకుండ డబ్బులు తీసుకొని 59 జీవో కింద రెగ్యులర్‌గా చేసుకున్న వారికి ఇంటి నిర్మాణానికి అనుమతులు



ఇస్తున్నారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారా ? లేదా అని టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షించకపోవటం దారుణమన్నారు. టౌన్ ప్లానింగ్‌లో అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ సైతం కౌన్సిలర్లకు సముచిత గౌరవం ఇవ్వటం లేదని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ అధికారులు కూర్చున్న వరుసలో కూర్చో వలనటంతో కమిషనర్ స్టేజ్ దిగి అధికారుల కూర్చున్న వరుసలో కూర్చోన్నారు. అలాగే మున్సిపల్ అభివృద్ధి కోసం డిప్యూటేషన్‌పై వచ్చిన అసిస్టెంట్ కౌన్సిలర్ ఇష్టానురీతిగా వ్యవహరిస్తున్నారన్నారు. డిప్యూటేషన్ రద్దు చేసి పంపించాలని కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం నిర్మాణంలో కొందరు ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించి డబుల్ బెడ్‌రూంలను విక్రయిస్తున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం అమ్మకాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే సహించేదిలేదన్నారు. అక్రమాలకు పాల్పడిన అవినీతి అధికారులను సహించేది లేదని, తమ పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సభ్యులు పలు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈసమావేశంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** నంగునూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామ శివారు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సోమవారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ త్రీ టౌన్ పోలీసులు పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ ఆఫీస్ నెం.8712667445, 8712667447, 8712667446 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** నీట్ అవకతవకలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని బిఆర్ఎస్వీ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి కసాపురం కిరణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ 2024 పరీక్ష ఫలితాలు జాతీయ సంస్థలపై అనుమానాలు సంకోచిస్తున్నాయని అన్నారు. నీట్ ఎగ్జామ్ దేశవ్యాప్తంగా దాదాపు 25 లక్షల మంది రాశారని దీనికి 720 మార్కులు ఉంటాయన్నారు. 4:1 నిష్పత్తిగా లెక్కింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 80 వేల మంది పరీక్ష రాయడం జరిగిందని, గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ నుంచి టాప్ 5,10 ర్యాంకులు మన విద్యార్థులే ఉండేవని కానీ ఈసారి అలా జరగలేదని పేర్కొన్నారు. ఆల్ ఇండియాలో అసాధారణమైన రీతిలో 67 మందికి టాప్ ర్యాంక్ రావడం ఆలోచించాల్సిన విషయమని మండిపడ్డారు. ఒకే సెంటర్లో పరీక్షలు రాసిన విద్యార్థులు టాప్ 6, 7 ర్యాంకులు రావడం దేశవ్యాప్తంగా అనుమానలను రేకెత్తిస్తుందన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి :** ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన మొదటి ప్రజావాణికి పిర్యాదులు వెల్లువెత్తాయి. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణికి 48 పిర్యాదులువచ్చాయి. కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డీఆర్ఓ పద్మజారాణి లు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకి సంబంధించిన ఆర్జీలు , 18 డిఆర్డిఓకు సంబంధించిన ఆర్జీలు 04, పంచాయతీ రాజ్ శాఖ సంబంధించిన ఆర్జీలు 05, ఇతర శాఖలకు సంబంధించినవి ఆర్జీలు 21 అందాయన్నారు. ప్రజావాణిలో మొత్తంగా 48 పిర్యాదులు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణి ని సోమవారం నుంచి మళ్లీ పునరుద్ధరింపజేశారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రారంభంకాని అభివృద్ధి పనులు NRGS పనులు పెండిగ్లో ఉన్న పనులను మొదలుపెట్టాలని ఆదేశించారు.

# ధరణి సమస్యలకు పరిష్కారం చూపండి

**ప్రజాపక్షం/ మునిపల్లి :** ధరణి పోర్టల్ పలు సమస్యల వల్ల రిజిస్ట్రేషన్లు జరగడం లేదన, అందుకు వాటి సమస్యల పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ కృపానందంను మండల సభలో సభ్యులు నిలదీసారు. ఈ సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి ఎంపిడిఓ సమావేశ మందిరంలో ఎంపీపీ శైలజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ వల్ల పౌతి మార్పిడీలు,జరగడం లేదని పల్లెల్లో రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఎంపిటీసీ పాండుతో పాటు పలువురు సభ్యులు సభలో ప్రస్తావించారు. అందుకు డిప్యూటీ తహసీల్దార్ స్పందించి బిల్లు ఎందుకు రావడం లేదని వాటిని సంబందించి పనులు ఏమైనా చేయలేదా. అన్ని పూర్తి చేశాము కాదా అంటూ జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, ఎంపీపీ శైలజ శివశంకర్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ మధుకర్‌ను ప్రశ్నించారు. అందుకు ఏఈ స్పందిస్తూ గతంలో పని చేసిన ఏఈ మొగులయ్యకు తెలుసునని ఆయన తనకు రికార్డు ఇవ్వలేదనిబదులు సమాదానం ఇచ్చారు. ఈ విషయంలో జడ్పీటీసీ స్పందిస్తూ ప్రభుత్వం మారినంత మాత్రాన పనులకు బిల్లులు ఆపడం ఎంత వరకు సమంజసమని, చేసిన పనులకు బిల్లులు అడుగుతున్నాము తప్ప చేయని పనులకు ఆడగడం లేదని, ఈవిషయంలో జిల్లా అదికారులు స్పందించి బిల్లులు వచ్చేలా చూడాలని సభలో వివరించారు. అదే విధంగా పంటలకు సంబంధించిన భీమా ప్రభుత్వం భరిస్తుందని అందుకు ఏఈఓల వద్ద వెళ్లి ఆన్ లైన్‌లో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. వానకు దెబ్బతిన్న ,వర్షం పడకున్నా, పంటలకు భీమా వర్తిస్తుందన్నారు. అలాగే మిషన్ భగీరథ కు సంబంధించి కనెక్షన్లు లేక నీరు వృధాగా పోతుందని ఈ విషయంలో ఆ శాఖ ఏఈ అంగడ్‌కుమార్‌ను ఎంపిపీ శైలజ శివశంకర్ ఆదేశించారు. ఇందులో భాగంగా ఎంపిటీసీల పదవి కాలం జులై 3 వ తేది తో ముగుస్తున్న సందర్భంగా ఈ మండల సభ చివరి సభ కావడం ఐదేళ్ల పాలనల చేసిన పలు అభివృద్ధి సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎంపిడిఓ డాక్టర్ హరినందన్ రావు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు శివకుమార్, ప్రశాంత్, సంతోష్‌కుమార్, బాగయ్య, దశరథ్, యాదగిరి, శైలజ, అఖిల ,సందీప్, సభ్యులు పాండు, శివకుమార్, రేణుక, లక్ష్మి, విజయ రాధాబాయి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలోనే సన్మానం




**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల కేంద్రంలో సోమవారం నాడు ఎంపిపి మనోజ్ రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ జ్యోతి లక్ష్మి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధికారులు ,ప్రజాప్రతినిదులు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాల్సి ఉండగా జూలై 3తో ఎంపిటీసీల పదవి కాలం ముగుస్తుందని సర్వసభ్య సమావేశంలోనే సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల కార్యదర్శులు ,సామాన్య ప్రజలు, హాజరై నిబందనల ప్రకారం సమావేశాన్ని అధికారులు నిర్వహించక పోవడం ,ప్రజాసమస్యలపై చర్చించకుండా అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల సమావేశానికి హాజరు కాని ఎంపిటీసీలు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేదుకోలు అభినందన సభ ఏర్పాటు చేసి ఎంపిపి మనోజ్ రెడ్డికి ,ఎంపిటీసీలకు ఘనంగా వేడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలతో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు, సోసైటి చైర్మెన్లు, మాజీ సర్పంచులు, సామాన్య ప్రజలు కూడా పాల్గొన్నారు.

## మహిళా మున్సిపల్ కమిషనర్‌ను అవమానపర్చిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు,చైర్పర్సన్ కలిసి చేసే అవినీతికి మద్దతు ఇవ్వలేదని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిని మహిళ అని చూడకుండా అవమానపరిచారని సిద్దిపేట పట్టణ17వార్డు కౌన్సిలర్ రాధవేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట పట్టణ మున్సిపల్ సాధారణ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్‌కు సభావేదిక పైన సీటు కేటాయించకుండా కనీస గౌరవం ఇవ్వలేదని తెలిపారు. వారు మాట్లాడుతూ గత సమావేశాలలో కమీషనర్‌ను వేదికపైన ప్రక్కనే కూర్చోబెట్టుకుని సమావేశాలను నిర్వహించారు కదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,చైర్‌పర్సన్ చేసే అవినీతిని కమీషనర్ అడ్డుకుంటుందని,వారి ఆటలు సాగడం లేదని మహిళా కమీషనర్‌ను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసం అని ఆవేధన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీకు తానా అంటే తందాన అన్న కమీషనర్లను చైర్‌పర్సన్ పక్కన కూర్చోబెట్టుకొని మున్సిపల్ సమావేశాలు నిర్వహించారు కదా। ఇప్పుడు ఏమైంది మీ సాంప్రదాయం అని ప్రశ్నించారు. సిద్దిపేట ప్రజలు ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన ప్రజాప్రతినిధులను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

## ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ప్రజావాణికి వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్థతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. భూ సమస్యలు 30,పెన్షన్ 10,డబుల్ బెడ్ రూమ్ 3, ఉద్యోగం 2, ఇతర సమస్యలపై 46 దరఖాస్తులు మొత్తం 91దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికకు హక్కుపత్రం కల్పించాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** స్మశాన వాటిక స్థలానికి హక్కు పత్రం కల్పించాలని కోరుతూ సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన దళితులు మెదక్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన దళితులు గత 90 సంవత్సరాలుగా సర్వే నంబర్ 61 భూమిలో లో గ్రామానికి చెందిన దళితులు ఎవరైనా చనిపోతే బొందలు పెడుతున్నారని అన్నారు. అయితే ధరణి వచ్చిన తర్వాత కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో స్మశాన వాటిక స్థలం తమదంటూ ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారని, గ్రామ పంచాయతీ పాలకవర్గం స్మశాన వాటిక స్థలం దళితుల దేనని తీర్మానం



చేసినప్పటికీ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు హక్కు పత్రం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విషయమై ఆర్డీఓకు, తాసిల్దార్ కు పలుమార్లు విన్నవించినప్పటికీ కనీసం పంచనామా చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి స్మశాన వాటిక స్థలం దళితులకు హక్కు పత్రం కల్పించాలని ఆయన కోరారు.

# ప్రమాదకరంగా మారిన ప్రయాణం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**అధికారుల పట్టింపు లేని తనంలో వరంగల్ నగరంలోని 12వ డివిజన్ దేశాయి పేట్ రోడ్డు సికేం కళాశాల కెనాల్ లక్ష్మీ టౌన్ షిప్ నుండి పగిడిపల్లికి వెళ్ళే దారి గుంతల మయంగా మారి రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని భయం గుప్పిట్లో ప్రయాణిస్తున్నారు. అసలే వర్షాకాలం సమీపిస్తుండడంతో ఇదివరకే ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడి కంకర తేలింది. ఈ రోడ్డుపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుండడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. అదేవిధంగా ఈ రోడ్డుపై వీధి లైట్లు కూడా సరిగ్గా వెలగడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది, కార్పొరేటర్ చొరవ తీసుకొని ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



## నీట్‌లో ఉత్తమర్యాంక్ సాధించిన గిరిజన విద్యార్థులు





**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** నీట్‌లో ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. పోరిక సభాపతి సౌరబ్ అభయనంద్ 498 మార్కులు జాతీయ కేటగిరి ర్యాంక్ 3033, పోరిక సూరజ్ 473 మార్కులు, జాతీయ క్యాటగిరిలో 4174 ర్యాంకులు సాధించారు. ఇద్దరికి ఎంబిబిఎస్‌లో ఏ కేటగిరిలో ప్రభుత్వ కళాశాలలో సీట్లు వచ్చే అవకాశం ఉంది. పోరిక సభపతి సౌరభ్, అభయనంద్ తండ్రి పోరిక జయరాం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, అలాగే పోరిక సూరజ్ తండ్రి కోర్టు ఉద్యోగం చేస్తున్నారు. వీరిద్దరు అన్నదమ్ములు కావడం విశేషం. ఈ సందర్భంగా గ్రామస్తులు అన్నదమ్ములు ఇద్దరికి ఎంబిబిఎస్ సీట్ సాధించినందున హర్షం వ్యక్తం చేశారు.

## నూతన బస్‌సర్వీస్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో జూన్ ఒకటవ తేదిన గ్రామంలోని గిరిజన విధ్యార్థులు బస్‌సౌకర్యంలేక ఉన్నత చదువులకు దూరమౌతున్నాము బస్‌సౌకర్యం కల్పించండి మహోప్రభోనని మొర పెట్టుకున్న వార్తా కథనమేకాకుండా గతంలో గ్రామంలోని కాంగ్రేస్ పార్టీనాయకులు వివిధపార్టీలకు చెందిన నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ మామ హనుమకొండ జిల్లారెడ్‌క్రాస్‌సొసైటి వైస్‌చైర్మన్ పెద్దివెంకటనారాయణగౌడ్ ధ్రుష్టికి తీసుకెల్లగా వెకటనారాయణ గౌడ్ ప్రత్యేక చొరవతీసుకుని హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తాపట్‌నాయక్ ధ్రుష్టికి తీసుకెల్లి ఎర్రబెల్లి గ్రామానికి బస్‌సౌకర్యం కల్పించాలని కోరగా వెంటనే స్పందించి సోమవారం హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తాపట్‌నాయక్ ఎర్రబెల్లి గ్రామంలో నూతన బస్‌సర్వీస్‌ను ప్రారంబించారు ఈసంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలోబాగంగా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం నుండి హనుమకొండ వరకు నూతన ఆర్‌టిసి బస్ సేవలను గ్రామప్రజలు చదువుకునే యువతీయువకుల కోరికమేరకు కొత్తపల్లి మార్గం గుండా ఆర్‌టీసిబస్ రవాణాను ప్రారంబించడం జరిగిందని ఎర్రబెల్లి గ్రామం నుండి హనుమకొండకు సుమారు 40 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికి ఎర్రబెల్లి గ్రామప్రజల సౌకర్యార్థం గ్రామయువతీ యువకుల కోరిక మేరకు ఆర్‌టీసి ద్వారా తెలంగాణ ప్రజలకు మరింత సేవలు అందించేందుకు క్రుషి చేస్తామని జిల్లాకలెక్టర్ సిక్తాపట్‌నాయక్ తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్‌నాయక్ , వరంగల్ ఆర్‌ఎం వసంత,డిప్యూటి ఆర్‌ఎం భానుకిరణ్, రెడ్‌క్రాస్ సొసైటివైస్‌చైర్మన్ పెద్దివెంకటనారాయణగౌడ్, తహాశీల్దార్ కోమి, ఎంపిడిఒ ప్రసన్నలక్ష్మి, ముద్దసాని వరుణ్, శ్రావణ్, జ్యోతిరఘు, దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల తమ సమస్యలపై కలెక్టర్ మొత్తం 81 వినతులు సమర్పించారు. రెవెన్యూ శాఖకు సంబంధించినవి 55, పౌర సరఫరాల శాఖకు 4, వైద్య ఆరోగ్యశాఖకు 4, సంక్షేమ శాఖ4, ఇతర శాఖలకు సంబంధించిన 14 మొత్తం 81 దరఖాస్తులు జిల్లా కలెక్టర్, డిఆర్‌డిఓ కౌసల్యదేవి, జడ్పిసిఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సిదం దత్తు, కృష్ణవేణిలతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పదంతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

**ప్లాస్టిక్ నియంత్రణ మార్పు ముందు జిల్లా అధికారుల నుండే రావాలి : ప్రావిణ్య**

పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులనుద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. ప్లాస్టిక్ నియంత్రించేందుకు మార్పు ముందు జిల్లా అధికారుల నుండే రావాలని, తద్వారా మండల, గ్రామస్థాయిలలో పూర్తిగా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్లాస్టిక్‌ను నియంత్రించాలని, దానికి ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ సీతం దత్తు, కృష్ణవేణి, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, జడ్పిసిఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13 బహిరంగ వేలం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** ఈ నేల 13న జగదేవ్ పూర్ పశువుల సంత, కూరగాయాల అంగడి బజారు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో వేలం నిర్వంహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ. 10వేలు ధరవాతు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి




**ప్రజాపక్షం/పాలకుర్తి :** బడి ఈడు పిల్లలను తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని వావిలాల, వల్మిడి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమం నిర్వహించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయ బృందం హరిత, సరిత, తిరుమల దేవి, హరిప్రియ, సోమ మల్లయ్య, కొండయ్య, అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పదివికి మాత్రమే విశ్రాంతి... పనికి కాదు

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి :** పదివికి మాత్రమే విశ్రాంతి ... పనికి కాదని నిరంతరంగా బాల కార్మికులను బడిలో చేర్పించాలని స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సదాశివపేట మండలంలోని గత కొన్ని సంవత్సరాల నుండి విద్యాధికారిగా పనిచేస్తున్న డి. అంజయ్య తన పదవి విరమణ పొందడంతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను తన నివాసంలో కలిసి పేదల గురువు అంజయ్య బాల కార్మికుల విజయగాథలను పుస్తకానిన ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్బంగా డి అంజయ్య తాను ఈ నెల 15 వ తేదిన పదవి విరమణ సమావేశానికి హాజరు కావాలని అవిశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య ఎమ్మెల్యేను కోరారు. బాల కార్మికుల కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న అంజయ్యను ఎమ్మెల్యే కొనియాడారని బాల కార్మికులు లేని జిల్లా గా మార్చేందకు కృషి చేయాలని పేద విద్యార్థులకు సహాయంచేయాలని ఎమ్మెల్యే సూచించారు. 2016 నుండి సదాశివ పేట మండలంలో ఉత్తమ బోదనకు బాల కార్మికులను బడిలో చేర్పించుటకు కృషి చేసిన అంజయ్యను ఎమ్మెల్యే అభినందించారు. ఆహ్వానం తెలిపిన వారిలో విశ్రాంత మండల విద్యాధికారి అంజయ్యతో పాటు ఉపాద్యాయులు లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.




## ఆత్మరక్షణ విద్య అవసరం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** నేటి సమాజంలో ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ ఆదేశాలతో మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు ఆత్మరక్షణకు కరాటే లాంటి విద్యలు ఎంతో అవసరమని, మానసిక ఎదుగుదలకు, శరీర ధృడత్వానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ అందజేశారు.

## కోళ్ళఫామ్ బారి నుండి రక్షించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని పన్యా నాయక్ తండా గ్రామ సమీపంలో నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫామ్ వెంటనే రద్దు చేయాలని తండవాసులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. గత నెల రోజులుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నామని, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తండావాసులు కలెక్టర్‌తో అన్నారు. ఈ కోళ్ల ఫారానికి గ్రామ పంచాయతీ నుంచి కానీ సిడిపిఓ నుంచి కానీ ఎటువంటి అనుమతులు లభించక పోయిన, చుట్టూ ఉన్న రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న పట్టించుకోకుండా దీన్ని నిర్మిస్తున్నారన్నారు. ఈ కోళ్ల ఫామ్ వల్ల భయంకరమైన వైరస్లు ప్రబలి బర్డ్ ఫ్లూ, డెంగ్యూ, చికెన్ గునియా, స్వైన్ ఫ్లూ, కరోనా లాంటి భయంకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యా క్రాంతి, మాజీ ఎంపీటీసీ మాలోతు దేశిరాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎంసీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవిందర్ డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎంసీపీఐ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీల రవిందర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై ప్రజలు ఎంతో నమ్మకంతో గత ఆరు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి వెంటనే మంజూరు చేయాలని, పెరిగిన దరలకు అనుగుణంగా కనీస వేతనం రోజుకు రూ.1200 వరకు పెంచాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దామర కొండ రమేష్,పక్కల కిషన్,గుర్రాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, జిల్లా స్పోర్ట్స్ అధికారి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఇతరులు పాల్గొన్నారు. ఈ నెల 20వ తేదీన చేపట్టనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అడిషనల్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ పిల్లలలో నులి పురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి వికారం, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, పవన్, జిల్లాలోని వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు, ఎంసిహెచ్ డాక్టర్లు, సూపర్‌వైజర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.